తాజా వార్తలతో

# ఆత్మీయ ఆహ్వానం

# 7వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

## అక్టోబర్ 9-10, 2010

## ఇండియానాపొలిస్ మహా నగరం

## సభాస్థలి (Venue)

Clarion Hotel & Conference Center
2930 Waterfront Parkway, West Drive
Indianapolis, IN, US, 46214
http://www.clarionhotel.com
Phone: (317) 299-8400 Fax: (317) 299-9257
Room Reservations: Toll Free 1-877-424-6423
(Special Telugu Sadassu discounts available)

మీ అందరి ప్రోత్సాహంతో, 1998లో ప్రారంభం అయినప్పటినుంచి ఇప్పటిదాకా దిగ్విజయంగా జరుగుతున్న ద్వైవార్షిక అఖిల అమెరికా తెలుగు సాహితీ సదస్సుల సత్సాంప్రదాయాన్ని అనుసరిస్తూ, అంతకంటే ఆసక్తికరంగా 7వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు ఇండియానాపొలిస్ మహానగరంలో రాబోయే అక్టోబర్ 9-10, 2010 (శనివారం, ఆదివారం) తారీకులలో జరగబోతోంది.

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా మరియు గ్రేటర్ ఇండియానాపొలిస్ తెలుగు అసోసియేషన్ వారి లాభాపేక్షలేని నిర్వహణలో జరుగుతున్న ఈ అంతర్జాతీయ స్థాయి సాహితీ సదస్సులో ఉత్తర అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ ఉన్న తెలుగు రచయితలు, పండితులు, విమర్శకులు, వక్తలు, భాషాభిమానులే కాక, తెలుగు భాషా, సాహిత్యాలను అన్నిచోట్లా పెంపొందించదల్చుకున్న వారందరినీ పాల్గొనమని సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

## సదస్సు ప్రధానాశయాలు

తోటి రచయితలను, సాహితీవేత్తలనూ, తెలుగు భాషా, సాహిత్యాభిమానులనూ వ్యక్తిగతంగా, ఆత్మీయ సాహిత్య వాతావరణంలో కలుసుకొని, సాహిత్య పరిచయాలను పెంచుకొనడం, ఈ సమావేశానికి వచ్చిన రచయితలందరికీ, తగిన స్థాయిలో తమ రచనలను, సాహిత్య పరమైన అభిప్రాయాలను సహా సాహితీ ప్రియులకి స్వయంగా వినిపించే అవకాశాలు కలిగించడం ఈ సదస్సు ముఖ్య ఆశయాలు

## ప్రత్యేక ఆకర్షణలు

స్వీయ రచనా పఠనం, నిష్ణాతుల సాహిత్య ప్రసంగాలు, నూతన పుస్తకావిష్కరణలు, పుస్తక విక్రయ శాల, చర్చా వేదికలు, సరదా సాహిత్య పోటీలు, సాహిత్య "ప్ర-జ" ప్రత్యేక వేదిక (సాహిత్యపరమైన ప్రశ్నలూ-జవాబులు), అందరూ అప్పటికప్పుడు పాల్గొనే గొలుసు కథ , మరెన్నో..... సభాంశాల విషయంలో సాహితీవేత్తల సముచిత సూచనలను స్వాగతిస్తున్నాం.

## రచయితలకు, వక్తలకు విన్నపం

ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో ప్రసంగించదల్చుకున్న వారు, స్వీయ రచనా విభాగంలో తమ రచనలను వినిపించదల్చుకున్నవారూ ఈ క్రింది నిర్వాహకులను సంప్రదించండి. ప్రసంగాంశాలు ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక పోకడల దాకా తెలుగు భాషాసాహిత్యాలకి సంబంధించినవే ఉండాలి. మాకు తెలిసీ సాహిత్య పరంగా ఈ సంవత్సరానికి రెండు అతి ముఖ్యమైన ప్రత్యేకతలు ఉన్నాయి. మొదటిది ఆదికవి నన్నయ మహాభారత రచనతో ప్రారంభం అయిన తెలుగు సాహిత్యం జరుపుకుంటున్న వేయి సంవత్సరాల పండుగ. "దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటి చెప్పిన శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక పంచ శతాబ్ది ఉత్సవాలు కూడా ఈ సంవత్సరమే. ఈ అంశాలపై ప్రత్యేక ప్రసంగాలు ఆహ్వానిస్తున్నాం.

అక్టోబర్ 1, 2010 లోపుగా నమోదు చేసుకున్న ముందుగా నమోదు చేసుకున్న ప్రతినిధులకు మాత్రమే ప్రసంగావకాశాలు లభిస్తాయి. కేవలం ఖర్చుల నిమిత్తం, విందులూ, ఫలహారాలతో రెండు రోజులకూ కలిపి కనీస ప్రవేశ రుసుము ఒక్కొక్కరికీ $50 మాత్రమే.

## పై ఊరి వారికి ప్రత్యేక సదుపాయాలు

ప్రతిష్టాత్మకమైన ఈ 7వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు కు ఉత్తర అమెరికాలో ఇతర నగరాలనుంచీ వచ్చే సాహితీవేత్తలకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఇండియానాపోలిస్ విమానాశ్రయం నుంచి ఉచిత వాహన సదుపాయం, హొటెల్ గది అద్దె కేవలం $55 plus tax, (సుమారు 40 % ప్రత్యేక తగ్గింపు సదస్సు ప్రత్యేకం) మొదలైన ఏర్పాట్లు చెయ్యబడ్డాయి. Please call reservations of Clarion Hotel & Conference Center toll free 1-877-424-6423 and mention “Telugu Symposium” to receive this special discount.

వీలైనంత వరకూ శుక్రవారం రాత్రికి (అక్టోబర్ 9, 2010) చేరుకోమని అందరినీ కోరుతున్నాం. విమానం టిక్కెట్లు ఇప్పుడే కొనుక్కుంటే అవి కూడా తగ్గింపు ధరకే అందుబాటులో ఉంటాయనేది అద్దరికీ తెలిసినదే!

సదస్సుపూర్తి వివరాలు వచ్చే వారం ప్రకటించబడతాయి.

ఈ సదస్సుకు సంబంధించిన ఏ విషయం పైనా ఈ క్రింది ఔత్సాహిక నిర్వాహకులను సంప్రదించండి. అతిథులను గౌరవంగా ఆహ్వానించి మర్యాద చేయడమే గ్రేటర్ ఇండియానాపొలిస్ తెలుగు అసోసియేషన్ ("గీతా") మరియు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ప్రధాన లక్ష్యం.

## For more information, please contact

## Convenors

వంగూరి చిట్టెన్ రాజు, (President, VFA)

vangurifoundation@yahoo.com, Phone 832 594 9054

అజయ్ పొనుగోటి (President, GITA)

ajay4gita@gmail.com, Phone: (317)345-4887

## Coordinator

"Ramu" Vidyasagar Chintala

chinthala@gmail.com, Phone: 317 414 8863

## ప్రధాన నిర్వాహకులు

Mohan Devaraju, dvmohan@msn.com, **Phone: 317 418 5418**

D.H.R. Sarma, dhrsarma@aol.com, Phone: 765 210 8753

Siva Prasad Kumpatla, spkumpatla@hotmail.com

Vinod Sadhu, vinod@svtechglobal.com

Chandrasekhar Krishnamaneni, raokcs@yahoo.com,